


కంఠమని నారాయణప్రసాద్ మృతి



నల్లజర్ల : ఎస్ఆర్‌కె అండ్ కెఎస్ఆర్ కళాశాల చైర్మన్ కంఠమని నారాయణప్రసాద్, శనివారం హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఆయన కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. తొలుత తణుకులోని ఆపిల్ ఆసుపత్రిలో, అనంతరం రాజమహేంద్రవరం బొల్లినేని ఆసుపత్రిలో చికిత్స పొందారు. పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆయనకు భార్య వసుంధర దేవి, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆయన మృతికి సంతాపంగా కళాశాలకు సెలవు ప్రకటించారు. నారాయణప్రసాద్ తండ్రి శ్రీనివాసరావు ఉంగుటూరు ఎంఎల్ఏగా పనిచేశారు.



తండ్రికి కేక్‌ను తినిపిస్తున్న ఆదిరెడ్డి వాసు




గోకవరంలో కన్నీటిపర్యంతమవుతున్న జనసేన నాయకులు సూర్యచంద్ర

అభ్యర్థుల మోదం.. ఆశావహుల ఖేదం..

- టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థుల తొలి జాబితా విడుదల
- ఉమ్మడి జిల్లాలో 9 టిడిపి, 2 జనసేనకు కేటాయింపు
- మిగిలిన స్థానాలపై కొనసాగుతున్న ఉత్కంఠ
- అసంతృప్తిలో పలువురు ఆశావహులు



ఆదిరెడ్డి వాసు(రాజమండ్రి)



ఎన్.రామకృష్ణారెడ్డి(అనపర్తి)



బి.బలరామకృష్ణ(రాజానగరం)

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఎపిలో టిడిపి, జనసేన కూటమి అభ్యర్థులను ఆ పార్టీల అధినేతలు శనివారం ప్రకటించారు. దీనిలో భాగంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మొదట జాబితాలో జనసేనకు రెండు, టిడిపికి 9 సీట్లను కేటాయించారు. రాజానగరంలో జనసేన అభ్యర్థిగా బత్తుల బలరామకృష్ణకు, కాకినాడ రూరల్ నుంచి పంతం నానాజీకి టిక్కెట్లు ఖరారయ్యాయి. టిడిపి నుంచి తుని అభ్యర్థిగా యనమల దివ్యకు, పెద్దాపురం నుంచి మూడోసారి సిట్టింగ్ ఎంఎల్ఎ, మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్పకు, జగ్గంపేట జ్యోతుల నెహ్రూ, అనపర్తి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజమండ్రి సిటీ సిట్టింగ్ ఎంఎల్ఎ భవాని భర్త ఆదిరెడ్డి వాసు, ముమ్మిడివరం దాట్ల సుబ్బరాజు, మండపేట సిట్టింగ్ ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, కొత్తపేట మాజీ ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, పి.గన్నవరం మహాసేన రాజేష్‌లకు సీట్లు దక్కాయి. అయితే మిగిలిన స్థానాల్లో ఎవరెవరు ఎక్కడ నుంచి పోటీ చేస్తారనే ఉత్కంఠ నెలకొంది.

ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించిన చోట్ల అన్ని నియోజకవర్గాల్లోనూ టికెట్లు ఆశించి భంగపడిన ఆశావహుల నుంచి అసంతృప్తులు, అలకలు ఇరు పార్టీల్లోనూ కనిపిస్తున్నాయి. ప్రధానంగా ఉమ్మడి జిల్లాలో ఉన్న మూడు సిట్టింగ్ సీట్లపై స్పష్టత రాగా రాజమహేంద్రవరం రూరల్‌లో అక్కడి ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరికి టికెట్ కన్ఫార్మ్ చేయలేదు. దాంతో ఆయన అలకపూనినట్లుగా సమాచారం. ఈ నియోజకవర్గంలో పరిణామాలు ఎటు దారి తీస్తాయో అనే ఉత్కంఠ నెలకొంది. రాష్ట్రంలో అన్ని సిట్టింగ్ ఎంఎల్ఎ అభ్యర్థులను ప్రకటించినప్పటికీ రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గాన్ని మినహాయించడం చర్చనీయాంశమైంది. రాజమహేంద్రవరంలో సిట్టింగ్ ఎంఎల్శ్రీ ఆదిరెడ్డి భవాని స్థానంలో ఆమె భర్త వాసుకి టిక్కెట్ ఇవ్వడం ఆసక్తికరంగా మారింది.


పొత్తులో సహకారం దక్కేనా?

అన్నిచోట్ల సీట్లు ఆశించిన జనసేన నేతలు తమ అసంతృప్తిని వెళ్లగక్కుతున్నారు. జగ్గంపేట, కొత్తపేట వంటి నియోజకవర్గాల్లో ఆ నేతలు టిక్కెట్టు వస్తుందని ఆశలు పెట్టుకున్నారు. ప్రస్తుతం ఆయా సీట్లు టిడిపి ఖాతాలోకి వెళ్లడంతో జనసేన నేతలు ఎలా సహకరిస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే ఇరు పార్టీల నేతలు తమ శ్రేణులను బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తులు పెట్టుకున్నారని అందుకు సహకరించాల్సి వస్తుందని ఓట్లు బదిలీ కచ్చితంగా జరగాల్సి ఉంటుందని చెబుతున్నప్పటికీ కింద స్థాయిలో పార్టీ శ్రేణులు మాత్రం తీవ్రమైన అసంతృప్తిని వెళ్లగక్కుతున్నారు. ముఖ్యంగా జగ్గంపేటలో జనసేన ఇన్‌ఛార్జి పాటంశెట్టి సూర్యచంద్ర గత 90 రోజులుగా ఇంటికి దూరంగా ప్రజలకు దగ్గరగా అనే కార్యక్రమంతో విస్తతంగా పర్యటించి టిక్కెట్ తనదే అనే ఆశాభావంతో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళుతూ ప్రచారం చేస్తున్నారు. ఆయన ఆశించిన జగ్గంపేట సీటును టిడిపికి కేటాయించడంతో సూర్యచంద్ర, ఆయన అనుచరులు బోరున విలపించారు. కిర్లంపూడి మండలం గోనాడ నుంచి గోకవరానికి భార్యతో కలిసి నిరసనగా పాదయాత్ర నిర్వహించారు. అత్యుతాపురంలో తన తుదిశ్వాస విడుస్తానంటూ ప్రకటించడంతో పాదయాత్రపై ఉత్కంఠ కొనసాగింది. కాకినాడ రూరల్‌లో మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి భర్త టిడిపి సీనియర్ నేత సత్యనారాయణ మూర్తి రెండు రోజుల క్రితం తన అసంతృప్తిని వెళ్లగక్కారు. జనసేనకు సహకరించేది లేదని విలేకర్ల సమావేశంలో స్పష్టం చేశారు. పి.గన్నవరం సీటుని మహాసేన రాజేష్‌కు కేటాయించడంతో ఆగ్రహించిన టిడిపి మండల అధ్యక్షుడు తోలేటి సత్యనారాయణమూర్తి రాజీనామా చేశారు. రాజేష్ పేరును ప్రకటించడంపై పార్టీ మండల కార్యాలయానికి తాళం వేసి ఆయన ఈ సందర్భంగా నిరసన తెలిపారు. కొత్తపేట సీటుపై జనసేన నాయకుడు బండారు శ్రీనివాస్ ఆశలు పెట్టుకున్నారు. ఐదేళ్లుగా ప్రజలతో మమేకమై భారీగా ఖర్చు కూడా చేశారు. ఆయనను కాదని సీటు మాజీ ఎంఎల్ఎ బండారు సత్యానందరావుకు కేటాయించారు. అక్కడ శ్రీనివాసు టిడిపికి ఏ మేరకు సహకరిస్తాననేది చర్చనీయాంశంగా మారింది. గత ఎన్నికల్లో ముమ్మిడివరంను మొట్ట మొదటి సీటుగా జనసేన ప్రకటించింది. ఇక్కడ ముమ్మిడివరం నియోజకవర్గ నుంచి ఆశలు పెట్టుకున్న పితాని బాలకృష్ణ స్థానంలో దాట్ల బుచ్చిరాజుకి అవకాశం దక్కింది. అటు రాజానగరంలోనూ టిడిపి నేతలు ఇప్పటికే అసంతృప్తిని అధినేత ముందే ప్రదర్శించారు. దీంతో ఈ రెండు స్థానాల్లోనూ జనసేనకు టిడిపి నుంచి సహకారం ఎలా ఉంటుందనేదని వేచిచూడాలి. అలకలు, అసంతృప్తులకు అవకాశం ఇచ్చిన తొలి జాబితాలోనే ఇలా ఉంటే రాబోయే మిగిలిన సీట్ల విషయంలో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయనే చర్చ ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌కు మహర్దశ

రూ.269.64 కోట్లతో అభివృద్ధి

26న ప్రధాని మోదీ వర్చువల్‌గా శంకుస్థాపన



ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్‌కు మహర్దశ కలగబోతోందని, వచ్చే మూడేళ్లలో అద్భుతమైన, అధునాతమైన రైల్వేస్టేషన్ నగర వాసులు చూడబోతున్నారని ఎంపీ మార్గాని భరత్‌రామ్ తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అమృత్‌భారత్ స్టేషను పథకంలో భాగంగా రాజమండ్రి ప్రధాన రైల్వేస్టేషన్ అభివద్ధికి రూ.269.64 కోట్లు మంజూరు చేసిందన్నారు. ఈ పనులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 26న వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారన్నారు. ఐదుబళ్ల మార్కెట్ వద్దకు ప్రధాన ముఖ ద్వారం వచ్చేలా అత్యంత అద్భుతమైన ఫైవ్ స్టార్ రేంజ్ భవనం రాబోతోందని తెలిపారు. ప్రయాణికులు వేచి ఉండేటందుకు ఒక అంతస్తు, మల్టీ షాపింగ్ మాల్‌గా ఒక అంతస్తు, ప్రయాణికులు అల్పాహారం, భోజనం చేసేందుకు ఒక హోటల్, దూర ప్రయాణికులు వసతి సౌకర్యాలతో గదులు..ఇలా అన్ని రకాల సౌకర్యాలతో రైల్వే స్టేషను భవనం ఆవిష్కృతం కానుందని చెప్పారు. ఇప్పటికే రాజమండ్రి రైల్వే స్టేషను కు తాజాగా 4, 5 ప్లాట్‌ఫారమ్స్ తీసుకొచ్చామన్నారు. గోదావరి నదిపై ఉన్న ఆర్చ్ వంతెన డిజైన్లో నగర రైల్వేస్టేషన్ కొత్త భవనం ఎలివేషన్ తో నిర్మించనున్నారని ఎంపీ భరత్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ, రైల్వే శాఖ మంత్రికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



బిఎంయు పనులపై ఆరా తీస్తున్న జెసి తేజ్‌భరత్

త్వరలో జంభూపట్నంలో బిఎంయు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్


కోరుకొండ మండలం జంభుపట్నంలో త్వరలో బల్క్ మిల్క్ యూనిట్ అందుబాటులోకి రానుందని జెసి తేజ్ భరత్ తెలిపారు. ఈ యూనిట్ పనులను ఆయన శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జంభూపట్నం గ్రామంలో రూ.16 లక్షలతో బల్క్ మిల్క్ యూనిట్ భవనాన్ని నిర్మిస్తున్నారన్నారు. ఈ కేంద్రానికి 46 జగనన్న పాల వెల్లువ పాల సేకరణ కేంద్రాలు ద్వారా ప్రతి రోజూ 160 లీటర్ల మేర పాలను సేకరిస్తారన్నారు. ఐదు వేల లీటర్ల పాలు శీతలీకరణ చేసేందుకు ఈ బల్క్ మిల్క్ యూనిట్ సామర్థ్యం కలిగి ఉంటుందదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యూనిట్‌కి రూ.10 లక్షలతో యంత్ర పరికరాలు కొనుగోలు చేసిందన్నారు. మార్చి ఒకటి నుంచి పాల సేకరణ ప్రక్రియ ప్రారంభించనున్న దృష్ట్యా పెండింగ్ పనులు వేగవంతం చేయాలని అదేశించారు. ఆయన వెంట జిల్లా పశుసంవర్థక అధికారి డాక్టర్ ఎస్‌జిటి.సత్యగోవింద్, జిల్లా సహకార అధికారి వై.ఉమా మహేశ్వరరావు, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ అధికారి ఎన్‌వివిఎస్.మూర్తి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తుది శ్వాస వరకూ జగనన్న వెంటే : ఎంపీ భరత్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

తుది శ్వాస వరకూ జగన్‌తోనే ప్రాయణిస్తానని, పార్టీని వీడే ప్రశక్తి లేదని రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్ స్పష్టం చేశారు. శనివారం సోషల్ మీడియా వేదికగా.. 'ఓటమి భయంతో బిజెపి మంతనాలు' శీర్షికతో ఒక వార్త హల్ చల్ అయ్యింది. ఈ విషయాన్ని ఎన్నికల ప్రచారంలో ఉన్న ఎంపీ భరత్ దృష్టికి పార్టీ శ్రేణులు తీసుకువెళ్లాయి. సోషల్ మీడియాలో వచ్చిన వార్తను చదివిన ఎంపీ భరత్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వెను వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపి..ఈ వార్త ప్రచురించిన సోషల్ మీడియాపైనా, తెర వెనుక ఉన్న వారిపైనా తక్షణ చర్చలు తీసుకోవాలని ఎంపీ భరత్ కోరారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తాను పార్టీ మారవలసిన అవసరం లేదన్నారు. తనపై ఎంతో నమ్మకంతో రాజమండ్రి లోక్‌సభ స్థానం నుంచి 2019 ఎన్నికలలో అవకాశం ఇచ్చారని, అత్యధిక మెజారిటీతో గెలిచానన్నారు. అదే అభిమానంతో రానున్న ఎన్నికల్లో రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ స్థానం నుంచి పోటీ చేయమని జగనన్న ఆదేశించారన్నారు. తనపై సిఎం జగనన్నకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు అహర్నిశం శ్రమిస్తున్నానని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలను తప్పుదారి పట్టించి, లేనిపోని అపోహలు సృష్టించడం మంచి పద్ధతి కాదని ఎంపీ భరత్ హితవు పలికారు.

కార్టూ'నిజం'



టిక్కెట్ల కేటాయింపుపై హర్షం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం అర్బన్ నియోజకవర్గం నుండి టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ పేరును పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఆదిరెడ్డి ఇంట సంబరాలు జరిగాయి. టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వీట్లు పంచుతూ హర్షం వ్యక్తం చేశారు. ఆయన సతీమణి ఆదిరెడ్డి భవాని ప్రస్తుతం ఇదే నియోజకవర్గం నుండి ఎంఎల్ఏగా ఉన్నారు. ఆదిరెడ్డి వాసు ప్రస్తుతం టిడిపి రాజమహేంద్రవరం సిటీ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. భవారని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేదలకు విద్య, వైద్యపరంగా సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో ఆదిరెడ్డి వాసును గతం కంటే ఘనమైన మెజార్టీతో గెలిపించి అసెంబ్లీ మెట్లు ఎక్కిస్తామంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అర్బన్ కార్యాలయం వద్ద అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను ఆయన కట్ చేశారు.



హర్షం వ్యక్తం చేస్తున్న టిడిపి శ్రేణులు

గోకవరం : టిడిపి, జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా జగ్గంపేట నియజోకవర్గం నుంచి జ్యోతుల నెహ్రూకు టిక్కెట్‌ను కేటాయించడంతో టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. గోకవరం దేవిచౌక్‌లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాల మేరకు జగన్ పాలనను గద్దె దించుతామని తెలిపారు. రానున్న కాలంలో ప్రజలు వైసిపికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. నియోజవర్గంలో నెహ్రూ హయాంలోనే కళాశాలలు, పరిశ్రమలు, రహదారులు వంటి అభివృద్ధి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మంగరౌతు రామకృష్ణ, గాజింగం సత్తిబాబు, బత్తుల సత్తిబాబు, పాలూరి బోసుబాబు, గురుపే భరత్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భవిత సెంటర్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భవిత సెంటర్‌ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ ఎస్.సుభాషిణి అన్నారు. శనివారం స్థానిక ఎస్‌కెవిటి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లోని జిల్లా స్థాయి భవిత సెంటర్లు పనితీరుపై సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. భవిత సెంటర్ల పనితీరు, విద్యార్థుల రోలు, హాజరు మెరుగుపడాలని, ప్రత్యేక శ్రద్ధ తీసుకుని భవిత సెంటర్లను నిర్వహించాలన్నారు. రోల్ తక్కువగా ఉన్న మండలాల్లో హాజరు పెంచడానికి ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐ ఈ ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కో-ఆర్డినేటర్ ఎన్.కనకబాబు, ఎకౌంట్స్ ఆఫీసర్ స్నేహలత, సెక్టోరియల్ అధికారులు గౌరీశంకర్, శ్రీనివాస్, సమగ్ర శిక్షా సూపరింటెండెంట్ ఎం.రమణ, ఐఇఆర్‌పి టీచర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సుభాషిణి

చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి

ప్రజాశక్తి - గోపాలపురం

పోలియోను తరిమికొట్టేందుకు మండల పరిధిలో ఉన్న పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఎంపిడిఒ కె.రమేష్ పిలుపునిచ్చారు. శనివారం ఎంపిడిఒ కార్యాలయంలో అన్నదేవరపేట పిహెచ్‌సి వైద్యాధికారి నవ్యశ్రీ, హుకుంపేట వైద్యాధికారి ఎన్.గాయత్రి, వైద్య సిబ్బందితో ఎంపిడిఒ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడారు. అప్పుడే పుట్టిన బిడ్డల నుంచి ఐదేళ్ల వయసు గల పిల్లల వరకు ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. మార్చి 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకూ అన్ని గ్రామాల్లో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ పోలియో చుక్కల కార్యక్రమం ఉంటుందన్నారు. 7,139 మంది పిల్లలను గుర్తించామన్నారు. పనుల నిమిత్తం వలస వచ్చిన కార్మికుల పిల్లలను గుర్తించి వారికి కూడా పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ జి.శ్రీనివాసరావు, సిడిపిఒ వైబిటి..సుందరి, సూపర్‌వైజర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధికి ఓటేయ్యండి : ఎపీ భరత్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం నగరం అభివృద్ధిలో పరుగులు పెడుతోందని, దాన్ని అడ్డుకునేందుకు కొన్ని దుష్ట శక్తులు అదే పనిగా కుట్రలు, కుతంత్రాలతో పని చేస్తున్నాయని రాజమండ్రి ఎంపీ, సిటీ నియోజకవర్గ వైసిపి కో-ఆర్డినేటర్ మార్గాని భరత్‌రామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి కావాలా, ప్రజలపై రుబాబు చేసే వ్యక్తులు..వడ్డీ వ్యాపారాల పేరుతో రాజకీయాలను అడ్డుపెట్టుకుని సామాన్య ప్రజల ఆస్తులను లాక్కునే వ్యక్తులు కావాలో మీరే నిర్ణయించుకవాలన్నారు. శనివారం నగరంలోని ఎంపీ కార్యాలయంలో సిటీ ముస్లిం మైనారిటీ సంఘ కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. సంఘ అధ్యక్షునిగా ఎమ్‌డి అరీఫుల్లా ఖాన్(చోటా ఖాన్), ఉపాధ్యక్షులుగా అల్తాఫ్, షేక్ జిలానీ, జాయింట్ సెక్రటరీగా ఎమ్‌డి అలీ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభకు ఎంపీ భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, నగర వైసీపీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, ముస్లిం నాయకులు జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు అరీఫ్, ముస్లిం మైనారిటీ జిల్లా అధ్యక్షుడు షేక్ వజీర్, బషీర్, నయీభాయ్, మైనారిటీ సంఘ పూర్వాధ్యక్షుడు రబ్బానీ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ గత దశాబ్దన్నర కాలం మేయర్లుగా టిడిపి వాళ్లే ఉన్నారని, ఒకే కుటుంబంలో మేయర్, ఎంఎల్‌సి, ఎంఎల్ఎ పదవులు పొంది నగరాన్ని ఏం అభివృద్ధి చేశారో చెప్పగలరా? అని ప్రశ్నించారు. నగరంలో బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్, రౌడీ షీటర్లను ప్రోత్సహించేది ఎవరనేది ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. అభివృద్ధి పనుల్లో కమీషన్ తీసుకుంటానని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అభ్యర్థించారు. రాజమండ్రి తూర్పు రైల్వే స్టేషనుకు వెళ్ళే మార్గంలో ఉన్న పాత కబేళా స్థలం షాదీ ఖానా నిర్మాణానికి నిర్మిస్తానన్నారు. ఇందుకు సంబంధించిన శాంక్షన్ ఆర్డర్స్‌ను వచ్చే రెండు మూడు రోజుల్లో వస్తాయన్నారు. అనంతరం ఎంపీ భరత్‌ను రాజమండ్రి సిటీ మైనారిటీ సంఘం తరపున ఘనంగా సత్కరించారు. అంతకు ముందు స్థానిక అశోకా థియేటర్ నుండి మార్గాని ఎస్టేట్స్ వరకూ భారీ మోటార్ సైకిల్స్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎంపీ భరత్, రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, నగర పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ షేక్ నిజామ్, రమ్యూల్, నయాం భాయ్, ఎండీ అక్రమ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న ఎంపీ భరత్



ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్న తలారి వెంకట్రావు

130 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలోని బ్రాహ్మణగూడెంలో 130 మందికి ఇళ్ల పట్టాలను గోపాలపురం ఎంఎల్ఎ తలారి వెంకట్రావు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌ను రానున్న ఎన్నికల్లోనూ ఆశీర్వదించాలని కోరారు. సర్పంచ్ జి.కుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి మట్టా వీరస్వామి, వైసిపి నాయకులు ఆత్కూరి దొరయ్య, ఆత్కూరి కృష్ణ, తహశీల్దార్ సావిత్రి, ఘనమనేని భాస్కరరావు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

పాలవెల్లువను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - చాగల్లు

జగనన్న పాలవెల్లువ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలనికొవ్వూరు డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ జి.రాధాకృష్ణ అన్నారు. శనివారం ఎంపిడిఒ కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపిడిఒ నాతి బుజ్జి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జగనన్న పాల వెల్లువతో మహిళా పాడి రైతులకు మేలు జరుగుతుందన్నారు. చాగల్లు మండలంలో చిక్కాలతో పాటు నేలటూరు ఎస్.ముప్పవరం, చంద్రవరం, బ్రాహ్మణగూడెం గ్రామాల్లోనూ పాల సేకరణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం మంగయమ్మ పశు వైద్యులు డాక్టర్ యు.ముకేష్, డాక్టర్ రాజేష్, పంచాయతీ కార్యదర్శులు గ్రామ సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

'మాలలకు ప్రాధాన్యత ఇవ్వాలి'

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

రాష్ట్రంలో ఎస్‌సిల్లో అధిక జనాభా కలిగిన మాలలకు అన్ని రాజకీయ పార్టీలు ప్రాముఖ్యత కల్పించాలని మాల మహాసభ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ బొంత శ్యామ్‌రవిప్రకాష్ అన్నారు. శనివారం కొవ్వూరు పట్టణంలోని నాలుగో వార్డు అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారరు. ఇప్పటివరకు అన్ని రాజకీయ పార్టీలు మాలలను ఓటు బ్యాంకుగానే పరిగణిస్తున్నాయన్నారు. రానున్న అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో ఎక్కువ జనాభా కలిగిన మాలలకు అసెంబ్లీ పార్లమెంట్ స్థానాల అభ్యర్థిత్వాన్ని కల్పించాలని కోరారు. ఏ రాజకీయ పార్టీ మాలలకు ప్రాధాన్యతో కల్పిస్తుందో ఈ పార్టీ విజయానికి రాష్ట్రంలో మాలలు అందరూ ఐక్యతతో కృషి చేస్తారన్నారు. ఈ సమావేశంలో టి.బంగారయ్య, బి.భాస్కర్, వై.మోషే, ప్రశాంత్, బి.భాను ప్రకాష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - గోపాలపురం

మహిళలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, మండల లీగల్ సర్వీస్ కమిటీ ద్వారా అందే ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని న్యాయవాదులు పివిపి.లక్ష్మి, కె.చంద్రశేఖర్ సూచించారు. శనివారం గోపాలపురం మండల సమైక్య కార్యాలయంలో డ్వాక్రా విఒఎలకు మహిళల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడారు. వివాహాలకు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించాలని, రెండవ పెళ్లివారి బారిన పడి మహిళలు మోసపోకుండా ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. వరకట్నం ఇవ్వడం, తీసుకోవడం నేరమన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వరకట్నం వేధింపులు, గృహహింస, మానసికంగా వేధింపులపై తగిన న్యాయం కోసం మండల లీగల్ సర్వీస్ కమిటీ ద్వారా ఉచిత న్యాయ సేవలను పొందాలన్నారు. వృద్ధ తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లల నుంచి చట్టం ప్రకారం భరణం పొందొచ్చని సూచించారు. మార్చ్ 9న కొవ్వూరు కోర్టులో మెగా లోక్‌అదాలత్ జరుగుతుందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎల్‌వి జె.రత్నకిషోర్, వెలుగు ఎపిఎం శ్రీనివాసరావు, సిసిలు సుజిని, రసూల్ బేగం, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

సారా స్థావరాలపై దాడులు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని గ్రామాల లంకల పరివాహక ప్రాంతాల్లో శనివారం ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తన సిబ్బందితో నాటుసారా స్థావరాలపై విస్తృత దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో వెలిచేరు పేరవరం లంకల ఇసుక తిన్నెల్లో నాటు సారా తయారు చేయుటకు సిద్ధంగా ఉంచిన పులిసిన సుమారు 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బాలిక అదృశ్యం

ప్రజాశక్తి - తాళ్లపూడి

సెల్ మాట్లాడొద్దని తల్లిదండ్రులు హెచ్చరించడంతో పదో తరగతి చదువుతున్న బాలిక అదృశ్యమైంది. ఈ ఘటన తాళ్లపూడి మండలంలో జరిగింది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మలకపల్లి గ్రామానికి చెందిన పదవ తరగతి చదువుతున్న మౌనిక అనే విద్యార్థినిని సెల్ఫోన్ చూడొద్దని తల్లిదండ్రులు మందలించారు. ఈనెల 17న ఇంటి నుంచి వెళ్లిపోయింది. శుక్రవారం రాత్రి తాళ్లపూడి పోలీసులకు మౌనిక తల్లి ఎల్లారేశ్వరి ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేశామని, దర్యాప్తు చేపట్టామని ఎస్ఐ శ్యామ్ సుందర్ తెలిపారు.

పేకాడుతున్న పలువురి అరెస్ట్

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలోని అన్నదేవరపేట శివారు తిరుగుడు మెట్ట గ్రామ పరిసరాల్లో పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి ముగ్గురిని అరెస్టు చేశామని పోలీసులు తెలిపారు. తాళ్లపూడి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ భగవాన్ దాస్ సిబ్బందితో ఈ దాడి చేశారు. నిందితుల నుంచి రూ.5,600 నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

కడియం : మండలంలోని మురమండ గ్రామ శివారు పాతూరి వెంకట్రావుచౌదరి నర్సరీ సమీపాన పేకాడుతున్న ఏడుగురు వ్యక్తులను శనివారం అరెస్టు చేసినట్లు కడియం ఎస్ఐ బి.కృష్ణసాయి తెలిపారు. వారి నుంచి రూ.34,460 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే మండలంలోని పొట్టిలంక గ్రామానికి చెందిన నాగిరెడ్డి త్రిమూర్తులు మద్యం అమ్ముతుండగా శనివారం దాడి చేసి పట్టుకుని అరెస్టు చేశామని సిఐ బి.తులసీధర్, ఎస్ఐ నాగదుర్గా ప్రసాద్ తెలిపారు. అతని నుంచి నాలుగు బీరు సీసాలు, నాలుగు విస్కీ సీసాలు స్వాధీనం చేసుకున్నామన్నారు.

కోటసత్తెమ్మను దర్శించుకున్న పలువురు ప్రముఖులు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని పసలపూడిలో నూతనంగా నిర్మించిన కోట సత్తెమ్మ ఆలయాన్ని నిడదవోలు ఎంఎల్ఎ జి.శ్రీనివాస్నాయుడు, మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావు తదితర ప్రముఖులు శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ కోట సత్తెమ్మ దీవెనలు రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదానం చేశారు. రూ.30 లక్షలతో నిర్మించిన ఆలయానికి నిడదవోలు ఎంఎల్ఎ రూ.2లక్షలు విరాళం అందించారని సర్పంచ్ కట్టా లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణానికి సహకరించిన పంచాయతీ సభ్యులకు, గ్రామస్తులకు, దాతలకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు నందిగం భాస్కరరామయ్య, ఎంపిటిసి సభ్యులు కట్టా వెంకటలక్ష్మి, మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ షాజహాన్, మాజీ ఎంపిపి వల్లేపల్లి రాజా, మద్దుకూరి శ్రీమన్నారాయణ, పార్థసారథి, గ్రామస్తులు పాల్గొన్నారు.

దేవాలయంలో అన్నదానం...

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడిలోని శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం అన్నదానం నిర్వహించారు. మాఘ పౌర్ణమి సందర్భంగా శ్రీరాజ్యలక్ష్మి లక్ష్మీనారాయణ శాంతి కళ్యాణం నిర్వహించారు. ఆలయ అర్చకులు గోవర్ధనం మదన గోపాల ఆచార్యులు, గోవర్ధనం శ్రీనివాస చక్రవర్తుల పూజా కార్యక్రమాలు చేపట్టారు. అంనతరం అన్నదానం చేశారు.

పని భారం తగ్గించాలని వినతి

ప్రజాశక్తి - తాళ్లపూడి

ఉపాధ్యాయులకు పని భారం తగ్గించడంతో పాటు విద్యార్థులకు వర్క్ షీట్లు భారం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని తూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖ అధికారి కె.వాసుదేవరావును కోరామని ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు తెలిపారు. పదవ తరగతి ఇన్విజిలేషన్, మూల్యాంకన సమయంలో వ్యాధిగ్రస్తులకు, బాలింతలకు మినహాయింపు ఇవ్వాలని కోరామన్నారు. అలాగే అనేక ఉపాధ్యాయ సమస్యలను డిఎస్ఇఒ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. తన పరిధిలో గల అంశాలను పరిష్కరిస్తానని డిఎస్ఇఒ హామీ ఇచ్చారని తెలిపారు. డిఎస్ఇఒను కలిసిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి సువర్ణ రాజు నిడదవోలు నగర కార్యదర్శి రమేష్ ఆడిట్ కమిటీ సభ్యులు థామస్ ఉన్నారు. డిఎస్ఇఒకు పూలబొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు.



రాస్తారోకో చేస్తున్న అగ్నికుల క్షత్రియులు

ఎంఎల్ఎ ద్వారంపూడి వ్యాఖ్యలపై ఆగ్రహం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబుపై ఇటీవల కాకినాడ సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అగ్నికుల క్షత్రియులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని పలు గ్రామాల నుంచి ర్యాలీగా వచ్చి సీతారామపురం గుడ్డువాని తూము సెంటర్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. అనంతరం వాడ్రేవు వీరబాబు, వైదాడి నూకరాజు, బర్రె లక్ష్మీనరసింహారాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మల్లాడి వరదరాజు, సంగాడి కామేశ్వరరావు, పి.సోమరాజు, వీరబాబు, సీతారామరాజు పాల్గొన్నారు.

రైతాంగ పోరాటానికి మద్దతు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఢిల్లీలో రైతాంగ పోరాటానికి క్రమంగా మద్దతు పెరుగుతోంది. కేంద్ర కార్మిక సంఘాల పిలుపుతో ఈ వారంలో కార్మికుల నిరసనలు హోరెత్తాయి. ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై బిజెపి ప్రభుత్వం అమానుషంగా వ్యవహరించిన విషయం విధితమే. కార్పొరేట్లకు బానిసలుగా చేసే విధానాలకు వ్యతిరేకంగా రైతులు నిరసించిన ర్యాలీపై ప్రభుత్వం పెల్లెట్ వర్షం కురిపించింది. ఈ నేపథ్యంలో రైతు సంఘాలకు మద్దతుగా కార్మిక సంఘాలు, ఇతర వామపక్ష పార్టీలు దేశ వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు ఇవ్వడంతో జిల్లాలోని కార్మిక సంఘాలు ఐక్యమై తమ గళం విపిస్తున్నాయి. కేంద్రంలోని బిజెపి ఇప్పటికైనా కార్పొరేట్ అనుకూల విధానాలపై పునరాలోచించుకోవాలని లేని పక్షంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరికలు విన్పిస్తున్నాయి.

నిరుద్యోగుల్లో అయోమయం

ఒకే సారి పలు పోటీ పరీక్షలకు నోటిఫికేషన్ విడుదల చేయటంతో నిరుద్యోగుల్లో అయోమయ పరిస్థితి నెలకొంది. ప్రతి ఏటా జాబ్ కాలెండర్ విడుదల చేస్తానని చెప్పిన వైసిపి ప్రభుత్వం ఆచరణలో పూర్తిగా భిన్నంగా వ్యవహరించడమే ఈ దుస్థితికి కారణం. మెగా డిఎస్సి ప్రకటిస్తామని ప్రకటించిన రేషనలైజేషన్ పేరుతో పోస్టులకు కోత విధించింది. డిఎస్సితో పాటు గ్రూప్-2లతో పాటు పలు కేంద్ర, రాష్ట్ర పోస్టులకు సంబంధించిన మరో 5 రకాల పోటీ పరీక్షలకు నోటిఫికేషన్ విడుదలయ్యాయి. డిఎస్సి పరీక్ష తేదీపై ఇప్పటికైనా అభ్యర్థులు పునరాలోచించాలని కోరుతున్న విషయం విదితమే. ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం ఒకేసారి పలు నోటిఫికేషన్లు విడుదల చేసిందనే విమర్శలు విన్పిస్తున్నాయి.

టిడిపి, జనసేన కూటమిలో జోష్

టిడిపి, జనసేన కూటమి అభ్యర్థుల తొలి జాబితాతో జిల్లాలో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. అయితే కొన్ని స్థానాల్లో క్లారిటీ ఇవ్వకపోవడంతో, మరికొన్ని చోట్ల అసంతృప్తుల అలకలు వెలుగుచూశాయి. తొలి జాబితాలో సీనియర్లకు సైతం స్థానం లభించకపోవటంతో కూటమి శ్రేణులను ఆందోళనకు గురి చేస్తోంది. అధికార వైసిపి అసెంబ్లీ స్థానాలతో పాటు, పార్లమెంటు స్థానాలకు సైతం ఇప్పటికై అభ్యర్థుల జాబితాను దశల వారీగా విడుదల చేసిన విషయం విధితమే. టిడిపి, జనసేన కూటమి ఆలస్యంగా జాబితా విడుదల చేయడం, ఇప్పటికీ కొన్నింటిపై స్పష్టత ఇవ్వకపోవడంతో కేడర్లో నిరుత్సాహం కనిపిస్తోంది. వీలైనంత త్వరగా మలి జాబితా విడుదల చేయాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.



పెరుగుతున్న ఎండలు.. వ్యాపిస్తున్న వ్యాధులు

జిల్లా ప్రజలను సీజనల్ వ్యాధులు చుట్టుముట్టడంతో ఆనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. జ్వర పీడితుల సంఖ్య క్రమ క్రమంగా పెరగటంతో ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రులలో ఒపిల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సౌకర్యాలు నేతి బీర చందంగా మారాయి. బ్లడ్ టెస్ట్లు మొదలుకొని వివిధ రకాల పరక్షలు, మందులు ప్రభుత్వ ఆస్పత్రులలో లభించడంలేదు. అత్యధిక మందిని జిల్లాలో ప్రధాన ఆస్పత్రులైన రాజమహేంద్రవరం, కాకినాడకు రిఫర్ చేస్తున్నారు. దీంతో రోగులు వెనకడుగు వేస్తున్నారు. తప్పని సరి పరిస్థితులలో తమ గ్రామాల్లోనే ఆర్ఎంపిలు, ఇతర ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ వైద్యరంగాన్ని మరింత సేవలు మెరుగు పర్చాలని ప్రజలు కోరుతున్నారు.

అదనపు మోటార్ల కొనుగోలుకు చర్యలు

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడి మండల ప్రజలకు శుద్ధిచేసిన గోదావరి నీటిని ఆటంకం లేకుండా అందించేందుకు అదనంగా మరో రెండు మోటార్లను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆర్డబ్ల్యుఎస్ డిఇ ఎన్.అప్పారావు తెలిపారు. ప్రజలకు తాగునీరు అందించేందుకు ప్రస్తుతం పనిచేస్తున్న మోటర్లు చెడిపోవడం వల్ల రెండు రోజులుగా నీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఆయన శనివారం మండలానికి వచ్చి ట్యాంకు, మోటార్లు పరిశీలించారు. డిఇ మాట్లాడుతూ చెడిపోయిన మోటార్లను రిపేరు చేస్తున్నామని, అదనంగా రిజర్వ్లో ఉండేలా 25 హెచ్పి సామర్థ్యం గల మరో రెండు లేక మూడు మోటార్లను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఆయన వెంట ఎఇ సూర్జహాన్ ఉన్నారు.

మళ్లీ జగన్కు పట్టం కట్టాలి

ఎంపీ కేశినేని నాని, మాజీ మంత్రి అనిల్కుమార్ యాదవ్

ప్రజాశక్తి - సీతానగరం

రానున్న ఎన్నికల్లో వైసిపికి పట్టం కట్టి జగన్మోహన్రెడ్డి మళ్లీ సిఎంను చేయాలని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని నాని, రాష్ట్ర మాజీ మంత్రి అనిల్కుమార్యాదవ్ పిలుపునిచ్చారు. సీతానగరం మండలంలో పలు అభివృద్ధి పనులను వారు ప్రారంభించారు.తొలుత మండలంలోని బొబ్బిల్లంకు నుంచి సీతానగరం వరకూ ఎంఎల్ఎ జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రఘుదేవపురం గ్రామంలో రూ.8 కోట్లతో నిర్మించనున్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవనాలకు శంకుస్థాపన చేశారు. సీతానగరం హై స్కూల్ ప్రాంగణంలో రూ.2.45 కోట్లతో నిర్మించిన క్రీడా వికాస కేంద్రాన్ని ప్రారంభించారు. అదే ప్రాంగణంలో రుడా నిధులతో నిర్మించిన జిమ్ను ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, కేశినేని నాని, జక్కంపూడి రాజా, రాజమండ్రి పార్లమెంటు అభ్యర్థి గూడూరి శ్రీనివాస్, క్రీడాకారిణి సైనా నెహ్వాల్ బహిరంగ సభలో మాట్లాడారు. మరో సారి జగన్ను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసీపీ నాయకులు, ఇన్చార్జులు,వివిధ విభాగాల కార్పొరేషన్ డైరెక్టర్లు, పార్టీ శ్రేణులు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న ఎంపీ కేశినేని నాని, మాజీ మంత్రి అనిల్కుమార్యాదవ్, సైనా

29లోగా లైఫ్ సర్టిఫికెట్ అందించాలి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

పెన్షనర్లు ఈ నెల 29లోగా లైఫ్ సర్టిఫికెట్లను అందించాలని జిల్లా ఖజానా అధికారి ఎన్.సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా సమర్పించని పింఛనుదారులు త్వరగా ఆయా ట్రెజరీ కార్యాలయాల్లో లైఫ్ సర్టిఫికెట్లను సమర్పించారని తెలిపారు. ఇందుకోసం ప్రత్యేకంగా రెండు కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా జీవన్ ప్రమాణ్ పోర్టల్లో ఈ సేవా కేంద్రాల్లో ఆధార్ కార్డు వివరాలతో లైఫ్ సర్టిఫికెట్ను సమర్పించే వీలుందన్నారు.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం, కాండ్రేగుల గ్రామానికి చెందిన **తుంపాల సీత** W/o. **తుంపాల రాజు** కు చెందిన వ్యవసాయ భూమి ఒరిజినల్ దస్తావేజులు పడిపోయినవి. కాండ్రేగుల గ్రామం నుంచి జగ్గంపేట కేంద్ర సహకార బ్యాంకుకు సంబంధించిన పని నిమిత్తం ఈనెల 22-2-2024వ తేదీన ద్విచక్ర వాహనంపై వస్తుండగా మార్గమధ్యలో పోయినవి. సర్వే నెంబర్లు 259-5a1a, 342-1e1, 342-3, 392-1.

ఈ పొలం ఒరిజినల్ దస్తావేజులు (1) నెంబర్: (1634/1979), దస్తావేజులు (2) నెంబర్: (1635/1979), దస్తావేజులు (3) నెంబర్: (342/1998), దస్తావేజులు (4) నెంబర్: (414/1963) ఈ దస్తావేజులు పోయినవి. దొరికినవారు జగ్గంపేట కేంద్ర సహకార బ్యాంకులో మేనేజర్కు గాని తమకు గాని అంద చేయవలసిందిగా కోరడమైనది.

ఇట్లు: తుంపాల సీత
W/o. రాజు, కాండ్రేగుల గ్రామం
జగ్గంపేట మండలం, కాకినాడ జిల్లా
ఫోన్:7396696045



పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి -సామర్లకోట

సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్లో 56వ అంతర్ జిల్లాల ఓపెన్ ఖోఖో టోర్నమెంట్ పోటీలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పోటీల నిర్వాహక కమిటీ కార్యదర్శి ఊబా జాన్ కెనడీ, మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్ నాయకత్వంలో ఈ పోటీలు మూడు రోజులు పాటు జరగనున్నాయి. పోటీలను వైసిపి పెద్దాపురం నియోజకవర్గ ఇన్ఛార్జి దవులూరి దొరబాబు, సుబ్బారావు, ఉండూరు కెటిసి విద్యా సంస్థల నాయకులు ప్రవీణ్ చక్రవర్తి, మున్సిపల్ చైర్పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి ప్రారంభించారు. ప్రధాన పోటీలను సాయంత్రం 6 గంటలకు ఫ్లడ్ లైట్ల కాంతిలో కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గోకిన సునేత్ర దేవి, వైసిపి రాష్ట్ర నాయకులు ఆవాల లక్ష్మీనారాయణ, స్పోర్ట్స్ అథారిటీ అధికారి టిఎస్ఆర్కె.ప్రసాద్, కార్యదర్శి సీతారామరెడ్డి, జాతీయ కోచ్ పోతుల సాయి, వార్డు కౌన్సిలర్ పాలిక కుసుమ చంటిబాబు, మున్సిపల్ కో అప్షన్ సభ్యులు సల్లూరి కళ్యాణ్, పిఆర్ బాలుర ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ స్టీవెన్ కింగ్, లింగం శివ ప్రసాద్, ఎం వెంకటేశ్వర్లు, ఎండివి.ప్రసాద్, పాల్గొన్నారు.



ప్రమాదానికి గురైన ఎంఎల్ఎ కారు

ఎంఎల్ఎ చినరాజప్పకు తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి -సామర్లకోట

పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్పకు శనివారం రాత్రి తృటిలో ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి రోడ్డు డివైడర్పైకి ఎక్కింది. ఈ ప్రమాదంలో ఎంఎల్ఎ చినరాజప్ప సురక్షితంగా బయట పడ్డారు. పెద్దాపురం నియోజక వర్గ తెలుగుదేశం అభ్యర్థిగా టికెట్ ఖరారు కాగా మంగళగిరి నుంచి నియోజకవర్గానికి చేరుకున్న ఎంఎల్ఎ చినరాజప్ప ర్యాలీగా పెద్దాపురం పట్టణానికి చేరుకునానరు. దర్గా నగర్ సెంటర్ వద్ద ఒక వ్యక్తి ఎంఎలఎ కారుకు అడ్డుగా రావడంతో డ్రైవర్ అతడిని తప్పించే ప్రయత్నంలో కారును ప్రక్కకు పోనిచ్చాడు. దీంతో అక్కడే ప్రారంభమైన రోడ్డు డివైడర్పైకి కారు ఎక్కి ప్రమాదానికి గురయ్యింది. ఈ ప్రమాంతో ఒక్కసారిగా ర్యాలీలో పాల్గొన్న నాయకులు భయాందోళనకు గురయ్యారు. ఎంఎల్ఎ సురక్షతంగా ఉండటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

సూర్యారావు నేత్రాలు దానం

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలోని పెద్దేవం గ్రామానికి చెందిన జమ్ముల సూర్యారావు శనివారం మృతి చెందారు. కుటుంబ సభ్యులు ఆయన నేత్రాలను దానం చేశారు. ఆయన కుమారులు బాపినీడు, సుబ్రహ్మణ్యం, కుమార్తెలు నళిని, సత్యవతిలను నేత్ర దాన ప్రోత్సాహకులు మద్దుకూరి శ్రీనివాస్ సూచన మేరకు నిడదవోలు శ్రీమతి రాజేశ్వరి రామకృష్ణ లైన్స్ కంటి ఆసుపత్రికి అందించారు. మృతుని కార్నియాలను సేకరించి హైదరాబాదు పంపించినట్లు తెలిపారు.

అఘనంగా ఈదరమ్మ ఉత్సవాలు

ప్రజాశక్తి - చాగల్లు

ఈదరమ్మ అమ్మవారి మహా ఉత్సవాలు గురువారం నుండి ఆదివారం వరకు నాలుగు రోజులపాటు బల్లల పండుగ మహెూత్సవంలో భాగంగా రజక సంఘం యూత్ ఆధ్వర్యంలో శనివారం గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ఊరేగింపులో భాగంగా శక్తి వేషాలు. గరగ నత్యాలతో భారీ ఎత్తున మందు గుండు సామాగ్లతో ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమంలో రజక సంఘం యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

PUBLICATION

In the Court of the Hon'ble Senior Civil Judge, Amalapuram

I.A. No. 472 of 2022 in **O.S. No. 65 of 2018**

Between:

Nalla Srinivasa Rao, S/o. Venkata Kasipathi Rao, age 52 years, Garapati Street, Amalapuram.

...Petitioner/ Plaintiff

Vs

Baluvu Santha Kumari, W/o. Haribabu, Near Degree College, Annavaram.

...Proposed 5th Respondent

The above named Plaintiff has instituted the above petition in I.A. No. 472 of 2022 against you, and the same stands posted to **11-03-2024 at 10.30 A.M** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble Court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

(By the Orders of the Hon'ble Court)

D.V.V.S.MURTHY

Amalapuram — Advocate, Amalapuram
Dt.19-02-2024 — Cell: 9848344577

రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక డాక్టర్ వైఎస్ఆర్ ఇంటర్నేషనల్ ఇండోర్ స్కేటింగ్ రింక్లో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలను కాకినాడ ఎంపీ వంగా గీత, ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఎంపీ గీత మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణా లతో తొలి ఇండోర్ స్టేటింగ్ రింక్ దేశంలోనే తొలిసారిగా కాకినాడలో ఏర్పాట య్యిందన్నారు. ఈ స్కేటింగ్ రింక్ క్రీడారంగంలో ఒక కలికితు రాయిగా అభివర్ణించారు. పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి సాధిస్తున్న కాకినాడ వంటి ప్రాంతంలో ఇటువంటి అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన స్కేటింగ్ రింక్ ఏర్పాటు కావడం ఈ ప్రాంత ప్రతిష్టను మరింత పెంచుతుందన్నారు. ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడారంగంలో ఎన్నో విజయాలు సాధిస్తున్న కాకినాడలో ఏర్పాటైన ఇంటర్నేషనల్ స్కేటింగ్ రింక్ ఈ ప్రాంత స్కేటింగ్ క్రీడాకారులకు ఎంతో ప్రయోజనాన్ని చేకూరుస్తుందన్నారు. 200 మీటర్ల ట్రాక్తో పాటు, వీక్షకుల కోసం గ్యాలరీ, టాయిలెట్స్, కార్యాలయం సహా అన్ని సదుపాయాలనూ తక్కువ వ్యవధిలో నాణ్యతా ప్రమాణాలతో నిర్మించారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి క్రీడా రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని, ఇటీవల నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమమే ఇందుకు నిదర్శనం అన్నారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ఆడుదాం-ఆంధ్ర పోటీలను సిఎం నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్సి కర్రి పద్మశ్రీ, కుడా చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు, ఎడిసి సిహెచ్.నాగ నరసింహారావు, మాజీ మేయర్, వైసిపి నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, ఎపి రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆర్.రాజగోపాల్, స్మార్ట్ సిటీ ఎస్ఇ పి.వెంకటరావు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీ వంగా గీత , ఎంఎల్ఎ ద్వారంపూడి

మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. 149/2023

Between:

బొద్దేటి సతీష్కుమార్ -వాది

మరియు

కాటంరెడ్డి జోగామణి, వగైరా -ప్రతివాద్లు

To:

D-1: కాటంరెడ్డి జోగామణి, W/o. కృష్ణ, వయస్సు 50 సంllలు, డో.నెం. 2-31, ఆంజనేయస్వామి గుడి వీధి, కొండపల్లి, పెద్దాపురం మండలం.

D-2: కాటంరెడ్డి శివశంకర్ @ శివ, S/o. కృష్ణ, వయస్సు 30 సంllలు, డో.నెం. 2-31, ఆంజనేయస్వామి గుడి వీధి, కొండపల్లి, పెద్దాపురం మండలం.

పై నెంబరు దావాలో మీరు ప్రతివాదులై వున్నారు. పై నెంబరు దావాలో శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు సమనులు పంపినా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు పై నెంబరు దావాలో సమనులు శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. సదరు దావాలో మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్న స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని ది. **27-2-2024వ తేదీన ఉదయం 10.30 నిllలకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయి తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున ఈ దావాను శ్రీ కోర్టు వారు తీర్మానించుదురని తెలియజేయడమైనది.

సిహెచ్.కె.దుర్గారావు
సిహెచ్.చంద్రశేఖర్
అడ్వకేట్స్, పెద్దాపురం
సెల్: 9848321584

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఆలమూరు

O.S. No. 26/2022

Between:

State Bank of India, Chemudulanka Branch, Rep. by its Manager, Chemudulanka, Alamuru Mandal, Alamuru ***...Plaintiff***

AND

Gurrala Manikanteswari and Others ***...Defendants***

D-2: Dasari Abbayi, S/o. Veerraju, Hindu, aged 55 years, Agriculture, D.No. 3-10, Near Chintalamma Temple, Pottilanka, Kadiam Mandal. **...2nd Defendant**

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. **07-3-2023 సంllరం తేదీ ఉదయం 10.30 నిllలకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి — **ఎం.రఘునాథ్**
24-2-2024 — అడ్వకేట్, రాజమండ్రి

సానా ఫౌండేషన్ ఆధ్వర్యాన ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-కాకినాడ

సాఫ్ట్వేర్ రంగంలో ఫ్రెషర్స్కు ఉద్యోగాలను కల్పించేందుకు సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాకిన్ ఇంటర్వ్యూలు విజయవంతంగా ముగిశాయి. కాకినాడలోని శ్రీరస్తు కన్వెన్షన్లో ప్రోక్సెలెరా సంస్థ భాగస్వామ్యంతో రెండు రోజుల పాటు జరిగిన ఇంటర్వ్యూలు శనివారంతో ముగిశాయి. ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ బిటెక్, ఎంఎస్, ఎఇ, ఎంటెక్ 2023, 2024 పాసౌట్ల కోసం ప్రత్యేకంగా ఇంటర్వ్యూలు జరిపామన్నారు. ఇఎల్ఎస్ఐ డిజైన్స్, ఎంబెడెడ్ సాఫ్ట్వేర్ ద్యోగాల కోసం ప్రోక్సెలెరా సంస్థ లిఖిత పరీక్షలతో పాటు ఇంటర్వ్యూలు జరిపిందన్నారు. అందులో ఎంపికైన విద్యార్థులకు కంపెనీ ప్రతినిధులు, ఫౌండేషన్ ప్రతినిధుల చేతుల మీదుగా వెంటనే నియామక పత్రాలను కూడా అందజేశామన్నారు. మిగిలిన ఫ్రెషర్లకు ఇంటర్వ్యూ, కమ్యూనికేషన్ స్కిల్స్పై అవగాహన కల్పించామన్నారు. విద్యార్థుల నుంచి లభించిన అనూహ్య స్పందన తమకు మరింత ప్రోత్సాహం ఇచ్చిందన్నారు. ఫిబ్రవరి 27, 28 తేదీల్లో ఐటి, నాన్ ఐటి రంగాల్లో ఇంటర్వ్యూలు జరుపుతామన్నారు. వాటిల్లో పదుల సంఖ్యలో కంపెనీలు భాగస్వాములవుతాయని చెప్పారు. అర్హత కలిగిన నిరుద్యోగులు అందులో పాల్గొనవచ్చని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులతో పాటు ప్రోక్సెలెరా సంస్థ సిఇఒ మోహన్ రాఘవేంద్ర వైస్ ప్రెసిడెంట్ కె.గురుప్రసాద్, డైరెక్టర్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రాలను అందజేస్తున్న ప్రతినిధులు

మహారాజశ్రీ అమలాపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో, అమలాపురం

I.A. 424/2023 in O.S. 23/2017

Between :

నడింపల్లి వెంకటపతిరాజు ...పిటీషనరు / వాది

మరియు

నడింపల్లి సత్తిరాజు వగైరాలు ...రెస్పాండెంట్లు / ప్రతివాదులు

To,

R_8 : **నడింపల్లి సుభద్రాదేవి**, 67 సంllలు W/o. (లేటు) వెంకట కృష్ణంరాజు, రాజుపాలెం, H/o. కొమరగిరిపట్నం, అల్లవరం మండలం, డాll బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.

R_9 : **సయ్యపురాజు విజయ**, 51 సంllలు, W/o. వెంకట సత్యనారాయణరాజు, రాజుపాలెం, H/o. కొమరగిరిపట్నం, అల్లవరం మండలం, డాll బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.

R_{10}: **నడింపల్లి రవికుమార్**, 49 సంllలు S/o. (లేటు) వెంకట కృష్ణంరాజు, రాజుపాలెం, H/o. కొమరగిరిపట్నం, అల్లవరం మండలం, డాll బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.

...8, 9, 10 రెస్పాండెంట్లు

పై నెంబరు దావాలో D_3 అయిన నడింపల్లి వెంకట కృష్ణంరాజు గారి మరణానంతరం వారి వారసులుగా మీలో 8, 9, 10 రెస్పాండెంట్లు అయిన మిమ్ములను పార్టీలుగా చేర్చవలెనని పిటీషనరు / వాది గారు పెట్టిన పిటీషనులో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు వచ్చినా తీసుకోని కారణంగా ఈ పబ్లికేషన్ ద్వారా మీకు నోటీసు పంపిస్తూ వాయిదా **ది.04-03-2024 సంllరం తేదీన ఉదయం గం. 10-30 నిllలకు** మీరు స్వయంగా గానీ, మీ అడ్వకేట్ గారి ద్వారా గానీ పైన తెలిపిన కోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేనిచో పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి అనుమతితో)

నడింపల్లి సత్యనారాయణరాజు
నల్లా రవిప్రసాద్, అడ్వకేట్స్
అమలాపురం. అమలాపురం.
ది.23-2-2024 సెల్: 94401 12512, 98664 78976

మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. 410/2023, O.S. 149/2023

Between:

బొద్దేటి సతీష్కుమార్ -పిటీషనరు

మరియు

కాటంరెడ్డి జోగామణి, వగైరా -రెస్పాండెంట్లు

To:

R-1: కాటంరెడ్డి జోగామణి, W/o. కృష్ణ, వయస్సు 50 సంllలు, డో.నెం. 2-31, ఆంజనేయస్వామి గుడి వీధి, కొండపల్లి, పెద్దాపురం మండలం.

R-2: కాటంరెడ్డి శివశంకర్ @ శివ, S/o. కృష్ణ, వయస్సు 30 సంllలు, డో.నెం. 2-31, ఆంజనేయస్వామి గుడి వీధి, కొండపల్లి, పెద్దాపురం మండలం.

పై నెంబరు పిటీషనులో మీరు రెస్పాండెంట్లు అయి వున్నారు. పై నెంబరు పిటీషనులో శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సదరు పిటీషనులో నోటీసు శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. సదరు పిటీషనులో మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్న స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని ది. **27-2-2024వ తేదీన ఉదయం 10.30 నిllలకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయి తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున పిటీషను శ్రీ కోర్టు వారు తీర్మానించుదురని తెలియజేయడమైనది.

సిహెచ్.కె.దుర్గారావు
సిహెచ్.చంద్రశేఖర్
అడ్వకేట్స్, పెద్దాపురం
సెల్: 9848321584

వల్లభ స్వామికి రూ.4.78 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతి గ్రామంలోని శ్రీ శృంగార వల్లభ స్వామికి శనివారం ఒకరోజు వివిధ టిక్కెట్ల ద్వారా రూ.3,66,460, అన్నదాన విరాళాల ద్వారా రూ.1,03,550, కేశఖండన ద్వారా రూ.7,240, తులాభారం ద్వారా రూ.750 ఆదాయం సమకూరిందని ఆలయ ఇఒ వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. యాత్రికులకు ఉదయం పులిహోర ప్రసాదం, మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించామన్నారు. యాత్రికులకు ఆలయ చైర్మన్ కర్రి వెంకట జగదీశ్వరరావు, ధర్మకర్తలు, ఎంపిటిసి కుంచె బుచ్చిరాజు, అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు, పురుషోత్తమాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, రమేష్, సత్యనారాయణ, స్వచ్ఛంద సేవకులు అంజనీ కుమార్, గ్రామస్తులు సహాయ సహకారాలు అందించారన్నారు.

పోరాటాల ఫలితమే ఇఎస్ఐ హాస్పిటల్

ప్రజాశక్తి-కాకినాడ

కార్మిక సంఘాలు, వామపక్ష పార్టీల ఎన్నో పోరాటాల ఫలితంగా కాకినాడలో ఇఎస్ఐ ఆసుపత్రి వచ్చిందని సిఐటియు జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ, జిల్లా కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ అన్నారు. ప్రారంభం కాబోతున్న ఇఎస్ఐ ఆసుపత్రిని శనివారం వారు సందర్శించారు. హాస్పటల్లో సౌకర్యాలను పరిశీలించారు. ఆ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 ఏళ్ల నుంచి సిఐటియు, ఇతర కార్మిక సంఘాలు, వామపక్షాలు ఇఎస్ఐ హాస్పిటల్ కాకినాడలో ఏర్పాటు చేయాలని ఎన్నో పోరాటాలు, ధర్నాలు చేశాయని, ఆ పోరాటాల ఫలితమే హాస్పటల్ ఇక్కడ వచ్చిందన్నారు. హాస్పటల్లో అన్ని రకాల సౌకర్యాలు, సిబ్బందిని త్వరితగతిన నియమించి కార్మికులందరికీ ఈ హాస్పిటల్ను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కాకినాడ నగరంలో ఇఎస్ఐ వర్తించకుండా చాలామంది కార్మికులు ఉన్నారని వారందరికీ ఇఎస్ఐ కార్డులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, కాకినాడలో షాపింగ్ మాల్స్ పెద్ద ఎత్తున ఉన్నాయని, వాటిలో ఇఎస్ఐ వర్తించేలా అధికారులు చర్యలు తీసుకోవాని కోరారు.